జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 15,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 6



## ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### - ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మార్చి-14(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఎర్రగట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే ఎర్రగుట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువాతో సత్కరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మరమ్మత్తులకు నోచుకోని పంతని బ్రిడ్జ్..!



### పట్టింపు లేని ఇరిగేషన్,రెవిన్యూ,కూడా అధికారులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి / ఐ నవోలు ,మార్చి 14 (ప్రజా జ్యోతి ) :**

హన్మకొండ జిల్లా ఐ నవోలు మండలంలోని పంతిని గ్రామంలో గత పాలకులచే నిర్మింపబడిన పందిని బ్రిడ్జి నేటికీ ఎన్నో ఏండ్లు గడవడంతో మరమ్మతు కు గురవడంతో ఆ బ్రిడ్జిపై వాహనాలు, వాహనదారులు ,స్థానిక ప్రజలు ,రైతులు ప్రయాణం చేయాలన్నా ఎప్పుడు కు లుతుందో అనే భయాందోళనలతో బిక్కు బిక్కుమంటూ ప్రయాణించాల్సిన దుస్థితి ఉందని వాపోతున్నారు. గత పాలకులు ,అధికారుల నిర్లక్ష్యంతో బ్రిడ్జి మరమ్మత్తు పనులు నేటికీ చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది దాటిన స్థానిక ఎమ్మెల్యే నిధులు కేటాయింపుకు సహకరించిన సంబంధిత ఇరిగేషన్,రెవెన్యూ కూడా అధికారులు పూర్తిగా ఈ బ్రిడ్జి నిర్మాణ మరమ్మతుకు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సంఘటనలు లేకపోలేదని విమర్శిస్తున్నారు. పందిని బ్రిడ్జి పై ఎందరో వివిధ శాఖల అధికారులు ,పాలకులు అనునిత్యం ప్రయాణిస్తున్న మరమ్మత్తు లో ఉన్న బ్రిడ్జి కనబడుట లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు...? బ్రిడ్జికి నిర్మాణ పనులు చేపట్టకపోతే స్థానిక పంపిణీ గ్రామ ప్రజలకు హైవే పై ప్రయాణించే వాహనాలకు ముప్పు తప్పదనే వాదనలు లేకపోలేదు. అధిక వర్షాలతో పంతిని గ్రామం వరద ముంపుకు గురయ్యే ప్రమాదం సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికార యంత్రాంగం ఈ పంతిని బ్రిడ్జిపై ప్రత్యేక దృష్టి పెట్టి బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టి పందిని బ్రిడ్జి పై వాహనదారులకు, భారీ వాహనాలకు ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా చూడాలని స్థానిక ప్రజలు, రైతులు వేడుకుంటున్నారు.

# స్కూల్ పిల్లల కిడ్నాప్, డ్రగ్స్ ఇచ్చి ఆపై హత్యాచారం..!!

### - స్కూల్ పిల్లల కిడ్నాప్, డ్రగ్స్ ఇచ్చి ఆపై హత్యాచారం..!!
### - పోలీసుల అదుపులో నిందితులు..?




2

## హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### -సంబరాల్లో పాల్గొన్న పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు



**వరంగల్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు. తాను మొదటి సారి వరంగల్ లో హెూలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హెూలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు..

-2 లో

## చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం



**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బాసాని కైలాసం, కనకలక్ష్మి, రమాదేవి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు కూడా ప్రజలకు అందిస్తే మేలు జరుగుతుందని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి మెంబర్ చంద్రప్రకాష్‌ను అభినందించారు. అదేవిధంగా పద్మశాలి మండల అధ్యక్షులు గా ఎన్నికైన సామల మధుసూదన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం కొప్పుల గ్రామంలోని పెద్దమ్మ తల్లిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం..



**దామెర, మార్చి 14 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి చంద్రగిరి గుట్టపై శ్రీ చెన్న కేశవ స్వామి కళ్యాణం వైభవం గా నిర్వహించారు. అర్చకులు వెంకట జోగా చార్యులు, నరసింహ చార్యులు, మురళి ఆచార్యులు వేద పండితుల మంత్రో చ్చారణ మధ్య స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం గుట్టపై పెద్ద గుండం కోనేరు చుట్టూ పల్లకిలో చెన్నకేశవ స్వామి వారితో పాటు ప్రదక్షిణ చేశారు. స్వామి వారికి అభిషేకాలు విశేష సహస్రనామాలు పంచామృతలతో అభిషేకం నిర్వహించి.. పసుపు కుంకుమ సమర్పించారు. స్వామి వారి కళ్యాణానికి జంగిలి చందర్, సురేష్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి మంగళ సూత్రాలు మట్టల సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ డైరెక్టర్ రాజు, గట్ల గోపాల్ రెడ్డి, గోల్కొండ శ్రవణ్, గట్ల కేశవరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం వీక్షించారు.



## స్కూల్ పిల్లల కిడ్నాప్, డ్రగ్స్ ఇచ్చి ఆపై హత్యాచారం..!!



**వరంగల్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి):** వరంగల్ లో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటూ ఓ ముఠా చేస్తున్న అరాచకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాలకు వెళ్లే బాలికలను కిడ్నాప్ చేసి, డ్రగ్స్ ఇచ్చి.. ఆపై అత్యాచారాలు చేస్తున్న ముఠా ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఓ బాలిక మిస్సింగ్ కేసుతో ఈ ఘోరాలు బయటపడ్డాయి. హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ల్యాదల్ల గ్రామానికి చెందిన ఓ మహిళ వరంగల్ మిల్స్ కాలనీ పరిధిలో నివాసముంటూ డ్రగ్స్‌కు బానిసయింది. తనతో పాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ఓ ముఠాగా ఏర్పడి.. పాఠశాల బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్ లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహిస్తుంది. పాఠశాలకు వెళ్లి వచ్చే సమయాల్లో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి వారికి దగ్గరవుతుంది. చనువు పెంచుకుని, కలివిడిగా ఉన్నట్టు నటించి బాలికలను కిడ్నాప్ చేస్తోంది. ఆ బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి.. అప్పటికే తన, తన గ్యాంగ్ కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగిస్తోంది. కిలాడీ లేడీకి డబ్బు ఇచ్చే మానవ మృగాలు.. బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారని తెలిసింది. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అక్కడే వదిలేసి వెళ్లిపోతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ పలువురు బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పక్కజిల్లాలకు కూడా తరలించినట్టు సమాచారం అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం ఓ బాలిక కనిపించకుండా పోగా కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరాతీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని, ఆ తర్వాత తనకేం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్టుగా తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ చేస్తోన్న అరాచకాలు తెలిశాయి. సదరు కిలాడీ లేడీని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తుంది. ఈ ముఠా తో బాధించబడిన బాధితులు అంతా పోలీసులను ఆశ్రయించినట్టు సమాచారం. ఈ విషయంలో మిల్స్ కాలనీ పోలీసులను వివరాలు అడుగగా త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. 25

## హెూలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు. తాను మొదటి సారి వరంగల్ లో హెూలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హెూలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హెూలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జిఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు



**భీమదేవరపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి ...** చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా ప్రజలు హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు. శుక్రవారం కొత్తకొండ ,ముల్కనూర్, తదితర మండల పరిధి లోని గ్రామాలలోని చతుర్థిశి కామ దానం నిర్వహించి. రంగురంగులతోని పర్యావరణానికి హానికాకుండా చిన్నారులు పెద్దలు కులమతాలకు అతీతంగా హెూలి పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనదిగా వస్తున్న కాముని పండుగ యోధుల దహన నిర్వహించి యువకులు ఉల్లాసంతో పండుగ వాతావరణన్ని ఆనందంగా నిర్వహించుకున్నారు. కొత్తకొండలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ముల్కనూర్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఎస్సై లు సాయి బాబు, దివ్య, హెూలీ వేడుకల లో పాల్గొని ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, యాటపోలు శ్రీనివాస్, గాజుల సతీష్, అనంతుల సత్యనారాయణ, కోక్కర కొండ రాజు, కంచరి వెంకటేశ్వర్లు, గుంటి సతీష్, రాజమౌళి, దూడల కనకయ్య ,డాక్టర్ రాజు, మారెడ్డి తిరుపతిరెడ్డి, రావుల కిరణ్, వై రవి, కంకల సదానందం, సురేష్, అనంతుల రాజు, మాడిశెట్టి కుమారస్వామి, అంచూరి సదానందం,మొగిలిపాలెం రాంబాబు, ఎర్రోజు వినయ్, కోతి రవీందర్ ,సింగం సమ్మయ్య,సదానందం, తదితరులు పాల్గొని హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 26

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి, మార్చి, 14(ప్రజాజ్యోతి):** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మత్స్యకారుడు బాధ వెంకన్న గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వలలో చిక్కుకొని మరణించగా,వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మరియు , పాల్గొన్నారు.

## రంగుల హెూలీ..ఆనందాల కేళి..!

**-సంగెం మండలంలోని అన్నిగ్రామాలలో ఘనంగా హెూలీ వేడుకలు**



**సంగెం,మార్చి14(ప్రజాజ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ సంబురాలు ఘనంగా జరిగాయి. హెూలీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచెత్తారు. యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థులు రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు. తెల్లవారుజాము నుంచే గ్రామాలలోని వీధుల్లో యువత భారీగా బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి కాముని దహన కార్యక్రమంలో గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏదైమైనా మండలంలో హెూలీ వేడుకలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకున్నారు6

## సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో హెూలీ సంబరాలు



**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి మార్చి 14** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని అధ్యాపకులందరూ ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రకృతిలో అన్నిరంగు లు ఆకర్షణీయంగా ఉన్నట్లు మీ యొక్క జీవితాలు కూడా ఆనందంగా ఉండాలి కోరారు ఈ వేడుకలలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాదిగ దండోరా నిరసన దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల మార్చి, 14(ప్రజాజ్యోతి):** టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ చేస్తున్న మాదిగ దండోరా నిరసన దీక్షలో పాల్గొన్ని తన మద్దతు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాటం దాదాపు 35 సంవత్సరాలయ్యింది. సుదీర్ఘ పోరాటంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినప్పటికి, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎట్టకేలకు ఈ వర్గీకరణకుఅనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలకే వర్గీకరణ చేయమనివిస్తృతమైన అధికారాలు ఇస్తూ తీర్పునిచ్చి దాదాపు 9 నెలలకాలంకావస్తున్నప్పటికి ఇప్ప టికీ పురోగతిసాదించకపోవడం ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణి కనపడుతుంది. ఇలాంటి విషయాన్ని అన్నీ రాజకీయపార్టీలను,అన్ని వర్గాల ను పిలిచి మాట్లాడి అభిప్రాయం చెప్పాలి. కాని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పిన తరువాత అన్ని వర్గాలను పిలవడం వారి దుర్మార్గ ఆలోచనకి సంకేతం. వారి పోరాటం చేసిందే జనాభా ప్రకారం మా రిజర్వే షన్ మాకు కావాలని చేశారు. మరో అన్యాయంచేయడానికి రాష్ట్రప్రభు త్వంతెరలేపింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వీళ్ళు చేస్తున్న న్యాయపోం ాటానికి సంపూర్ణమైనమద్దతు, వారి న్యాయ పోరాటానికి న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్ర ్మం లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఆకునూరి తిరుపతి, ఆదిరఘు,ఉద్దమారి మహేష్,గువ్వాడి లక్ష్మణ్ ఎండి అక్రమ్,నిమ్మల స్వామి, నానవేణి కుమార్, రాయకొమురు కూకట్ల దేవేందర్ పాల్గొన్నారు.

## కమనీయం..కళ్యాణం

**-ఉల్లేపల్లిలో అంగరంగ వైభవంగా మల్లిఖార్జునస్వామి కల్యాణమహెూత్సం**

**-కనువిందుగా జరిగిన స్వామివారి కల్యాణం**

**-పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



**మరిపెడ,మార్చి, 14(ప్రజాజ్యోతి):** హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తుల శివనామస్మరణ మధ్య మల్లిఖార్జున స్వామివారి కల్యాణమహెూత్సం కమనీయంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గుట్టపై మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. మంగళవాయిద్యాలు,భక్తుల జయజయ ధ్వానులు,వేద మంత్రోచ్చారణ నడుమ తాలిబొట్టు ధారణ.. తలంబ్రాల పర్వంతో పరమేశ్వరుడి కల్యాణం వేడుకగా సాగింది. ఆలయ వంశపారంపర్య నిర్వాహకులు రామడుగు అచ్యుత్రావు, సునిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ వేడుకలు భక్తజనం మధ్య కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ,వేలాది మంది భక్తులు తన్మయత్వంతో చేసిన శివనామ స్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కల్యాణ మహెూత్సవంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాకారాలు కొబ్బరి,మామిడాల తోరణాలు,వివిధ రకాల పూలతో అందంగా అలంకరణ చేయడంతో భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, మార్చి 14 (ప్రజాజ్యోతి):** వాన కొండయ్య గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం శుక్రవారం అంగరంగా వైభోగంగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి లు విచ్చేశారు. సంప్రదాయకంగా వస్తున్న ఆచారం ప్రకారం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, అక్షింతలు గ్రామ పెద్దల సమక్షంలో తీసుకొని ఊరేగింపుగా పొట్టిగుట్ట తండా గ్రామం వద్ద ఉన్న పవిత్రమైన వానకొండయ్య గుట్టకు తీసుకొస్తారు. ఈ కళ్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఈ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, అక్షింతలను సంప్రదాయం ప్రకారం గ్రామంలో ఉన్న చిన్నాపెద్దల తో కలసి డప్పు సప్పుల్లతో మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకొచ్చారు. అలా ఊరేగింపుగా తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను మొదటగా గుట్టకు కూసింత దూరంలో కడవెండి గ్రామంలో ఉన్న హనుమాన్ టెంపుల్ కి తీసుకెళ్లి పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి బయలు దేరి ట్రాక్టర్లో మగ్గం వేస్తూ స్వామి నీ గుహల్లో వెలిసిన శ్రీ వానకొండయ్యా లక్ష్మీనరసింహస్వామి నీ వేద పండితుల మంత్రోత్సవాల అనంతరం ఎమ్మెల్యే స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొని పూజలు చేసి పట్టువస్త్రాలు ,తలంబ్రాలు, అక్షింతలను సమర్పించడంతో పూజారులు యశస్విని ఝాన్సీ రెడ్డిలను అక్షింతలు వేసి ఆశీం- ్వదించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, ప్రజలు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్నేహ బంధం పెంచే పండుగ హెూలీ

**-కర్నెరవీందర్**



**వరంగల్ సిటీ, మార్చి14(ప్రజాజ్యోతి):** హెూలీ పర్వదినం సందర్భంగా నగరంలోని శంభునిపేటలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రంగ శాయి పేట బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, భాజపా జిల్లా నాయకులు కర్నె రవీందర్ కు పలువురు బిల్డర్లు, తాపీ మేస్త్రీలు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. బిల్డర్ పెద్ది ఎల్లయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తాపీ మేస్త్రీలు మరియు ప్లంబర్, సీలింగ్ వర్కర్స్ మరియు మహిళలు కర్నె రవీందర్ కు బొట్టు పెట్టి కుంకుమ చల్లి హెూలీ జరుపుకున్నారు.ా కర్నె రవీందర్ మాట్లాడుతూ హెూలీ పండుగ స్నేహబంధాన్ని, ప్రేమాన ంరాగాలను పంచే పండుగ అని అన్నారు. సందీప్, కుమార్, నరేష్, ఆలీ, రవి, సంజు, మేస్త్రీలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జోరుగా హెూలీ సంబరాలు



**టేకుమట్ల మార్చి 14 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండల కేంద్రంలో యువకులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు పిల్లలు హెూలీ పండుగను ఘనంగాజరుపుకున్నారు. మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో యువకులు మహిళలు రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు పలకరి ంచుకు ంటూ సంబరాలుచేసుకు న్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే హెూలీ సంబరాలు జరుపుకొని మండలం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలియజేశారు.

# ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మండలం రోజుల దిక్షలాగా గోటి అక్షింతల కార్యక్రమం

**గణపురం మార్చి, 14 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో గోటి అక్షంతల శోభ యాత్రఉదయం 08 గంటలకు ప్రారంభం కానుంది ఈ మహా కార్యక్రమంలో భాగస్వాములుగా జయశంకర్ భూపాలపల్లి సమ్మక్క సారాలమ్మ ములుగు రెండు జిల్లాల సేవకులు దాదాపు రెండు వందల మందితో గోటి ఆక్సింతల యజ్ఞం పూర్తి చేసినందుకు వారందరికీ పేరుపేరునా ప్రేమ పూర్వక అభినందనలు తెలుపుతూ వారికి ఆ భద్రాచల సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఈ రెండు జిల్లాల ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజు తెలపడం జరిగింది . ఈ శోభాయాత్రలో ప్రజలు పాలకులు అధికారులు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనగలరని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఇదే మా పిలుపుగా అందరిని ఆహ్వానిస్తుంది..



# రూ. 95 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**-గ్రామాలభివృద్ధేలక్ష్యంగాప్రజాప్రభుత్వం పనిచేస్తోంది**
**- అభివృద్ధిసంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కలబ్ధిదారునికి అందేలా చూస్తా**



**టేకుమటమార్చి, 14(ప్రజాజ్యోతి):**
మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో సుమారు రూ. 95లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా సుబ్బక్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టేకుమట్ల,పంగిడిపల్లి, పెద్దంపల్లి,వెలిశాల, గరిమిళ్లపల్లిగ్రామాలల్లో ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే మారుమూలగ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధిచెందాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని,సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు .ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలభాగస్వామ్యం తో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తు న్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. సదరు గుత్తేదారులునాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండలపార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కత్తి సంపత్, కృష్ణారెడ్డి,రవీందర్,బండ శ్రీకాంత్,శాస్త్రాల కిరణ్,మాదం కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు,సంపత్, రాజేందర్, స్వామిరావు,గట్టయ్య, పెరుమండ్ల క్రాంతి గౌడ్,బొల్లపెల్లి శ్రీకాంత్, రాచమల్ల సంపత్,తదితరులు పాలుగోన్నారు.

# హెూలీ సంబరాల్లో పాల్గొన్న బల్దియా కమిషనర్

**-అధికారులు సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలు**



**వరంగల్ సిటీ, మార్చి 14 (ప్రజాజ్యోతి):**
హెూలీ పండుగను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కుటుంబ సభ్యులు, అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది కమిషనర్ కు హెూలీ పర్వదినంను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈఈ లు రవి కుమార్, శ్రీనివాస్, డిఈ లు రంగారావు, కృష్ణ మూర్తి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నర్సింహులపేట మార్చి 14 (ప్రజా జ్యోతి)**
మండలంలోనిఅజ్మీరతండా గ్రామపం చాయతీ పరిధిలోని వాంకుడోతు తండాకు చెందిన వాంకుడోతు భీమా (46) సం. లు, ఫిబ్రవరి 23వ తేదీన భీమా భార్య బుజ్జి కుటుంబ తగదాలతో నిప్పటించుకుని చికిత్స పొందుతూ ఫిబ్రవరి 27న మృతి చెందింది. భార్య మృతి చెందడంతో మనస్థాపం చెందిన భీమా ఈ నెల 3వ తేదీన పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం దవాఖనకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ సురేష్ తెలిపారు. 00

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




**టేకుమట్ల మార్చి 14 ప్రజాజ్యోతి**
మండలంలోని పిఆర్ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడవెల్లి మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి స్వాతి రెడ్డి,దంపుతుల కూతురు లక్షితారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఆకునూరి తిరుపతి,ఆది రఘు,బందెల నరేష్,ఉద్దమారి మహేష్,గువ్వాడి లక్ష్మణ్,ఎండి అక్రమం, కూకట్ల దేవేందర్,తదితరులు పాలుగోన్నారు.

# గణపురం నాయకుల హెూలీ సంబరాలు



**గణపురంమార్చి, 14(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మోతపోతుల శివ శంకర్ గౌడ్ ఇంటివద్ద యువకులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు పిల్లలు హెూలీ పండుగను ఘనంగాజరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో యువకులు మహిళలు రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు పలకరించుకుంటూ సంబరాలుచేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి సంవత్సరం ఇలాగే హెూలీ సంబరాలు జరుపుకొని మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలియజేశారు.

# గణపురం ప్రభుత్వ ఉపాధ్యాయుల హెూలీ సంబరాలు



**గణపురం మార్చి, 14(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని అధ్యాపకులందరూ ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రిటైడ్ ఉపాధ్యాయులు బోనాల రాజమౌగిలి మాట్లాడుతూ అధ్యాపకులందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రకృతిలో అన్ని రంగు లు ఆకర్షణీయంగా ఉన్నట్లు మీ యొక్క జీవితాలు కూడా ఆనందంగా ఉండాలి కోరారు ఈ వేడుకలలో అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి దూలం కుమారస్వామి అమీర్ శెట్టి సారంగపాణి వీరయ్య ఓలాల రాజు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా మహిళలు ఘనంగా హెూలీ జరుపుకున్నారు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14**
గణపురం మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడా చూసిన రంగులు చల్లుకొని యువతి యువకులు కనిపించారు. చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్నారు. కేవలం రంగులతోనే కాకుండా రెయిన్ డాన్స్ లతో సందడి చేశారు. కొందరు పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని కెమికల్ రంగులతో ఆడకుండా సాంప్రదాయ రంగులతో హెూలీని సెలెబ్రేట్ చేసుకున్నారు. హెూలీ వేడుకల్లో చిన్నారులు సందడి చేశారు. హ్యాపీ హెూలీ అంటూ ఉదయం నుంచి పండుగ సంబరాలు జరుపుకున్నారు.

## ఊరేగింపుగా తీసుకువచ్చిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం



**వాజేడు, మర్చి 14, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఈనెల 17న జరిగే శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కొరకు డప్పు వాయిద్యాలతో దేవారల నృత్యాలతో ఊరేగింపుగా గుడి యాజమాన్యం, భక్తుల ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు పసుపు, కుంకుమ, నీళ్లతో అభిషేకం చేసి గ్రామ శివారు నుండి ఊరేగింపుగా సంతపాకల వద్ద గల నూతన అమ్మవారి మందిరం వద్దకు విగ్రహ దివ్య ప్రతిష్ట కొరకు తీసుకువచ్చారు. ఈనెల 15, 16వ తేదీలలో అమ్మవారి విగ్రహానికి గణపతి పూజలు, హెూమాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 7

## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణలి





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 14**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామివారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 13 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. హెూలీ పండుగ పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 14 ,ప్రజా జ్యోతి**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మత్స్యకారుడు బాధ వెంకన్న గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వలలో చిక్కుకొని మరణించగా,వారి పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు. 2

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**టేకుమట్ల మార్చి 14 ప్రజాజ్యోతి**
మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మో త్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు,కాంగ్రెస్ నేతలు,గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాఘవాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారికల్యాణమహెూత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేంకటేశ్వంస్వామి, లక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి రాఘవాపూర్ గ్రామంలోని పల్లె ప్రకృతివనం నుండి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంవరకు రోడ్డునిర్మాణ ంచేయిసానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పిసిసి అధికారి ప్రతినిధి గాజర్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కత్తి సంపత్, రాఘోత్తం రెడ్డి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,మాదం కొమురయ్య,దాసరపు సదానందం,శాస్రల కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు,సంపత్, నాంపల్లి వీరేశం, మైపాల్ రెడ్డి,పైడిపల్లి సతీష్ తదితరులు పాలుగోన్నారు.



# సోమనాథుడి కవిత్వం భావి తరాలకు అందించాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి



**పాలకుర్తి,మార్చి, 14(ప్రజాజ్యోతి):**
సోమనాథుడు ఆదికవి. తెలుగు భాషలో వ్రాసి ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించాడు. భాష, భావం, వస్తువు, ఇతివృత్తం, పాత్రలు, ఛందస్సు, ప్రక్రియ, అన్ని అంశాల్లోనూ కవిత్వాన్ని, సమాజాన్ని సవ్య, నవ్య మార్గంలో నడిచి విప్లవం తెచ్చిన విశ్వకవి. కవిత్వ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ఈ ప్రాంతం నుండి అనేకమంది కవులు, రచయితలు, కళాకారులు ఉద్భవించారు. ఇప్పుడు సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత ప్రపంచా నికి విస్తృ తంగా అందించాల్సిన అవసరం ఉందని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు ఆది కవి పాల్కురికి సోమనాథుడి లింగైక్య దినం సందర్భంగా సోమనాథుడి 786 వ దీపారాధన కార్యక్రమం, పాలకుర్తి సోమనాదుడు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆలయ పూజారుల మంత్రోచ్ఛారణల మధ్య సోమనాథుడి విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నిర్వహించారు. అనంతరం సమావేశంలో హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవులకు, కళాకారులకు, రచయితలకు పుట్టినిల్లు పాలకుర్తి అన్నారు. ఆది కవి పాల్కురికి సోమనా థుడు జన్మించిన నేలలోమనం పుట్టడం మన అదృష్టం అన్నారు. ఇంత చారిత్రాత్మక నేలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అందరితో కలిసి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సోమనాథుడి చిత్ర పటాలు వేసి విద్యార్థులకు సోమనాథుడి సాహిత్యాన్ని తెలియజేయా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరంగ స్వామి, సాహిత్యవేత మారేడుకొండ బ్రహ్మచారి, బేతి రమేష్, మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, డివిఆర్ శర్మ, దేవగిరి రామన్న, దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, గూడూరు లెనిన్, పులి గణేష్, సుదర్శన్ కూరపాటి, రాపాక సత్యనారాయణ, చీదర జగదీష్, మార్గం సాయి సందీప్ తేజ, సమ్మయ్య, ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ వెంకటయ్య, నిరంజన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**వెంకటాపురం,మార్చి 14 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శతవసంతాల చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం హెూలీ పర్వదినం నాడు శ్రీపద్మావతి,అలివేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణ మహెూత్స వం జరపడం ఆనవాయితీ. అదే ఆనవాయితీ ప్రకారం కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, స్నేహలత దంపతులు శ్రీవారిని దర్శించుకుని స్వామి వారిపై ఉన్న భక్తితో పట్టు వస్త్రాలు,చందన సుగంధ హారాలు సమర్పించారు. వారి వెంట ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ,పురోహితులు అజయ్ వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి వెంకటాపురం, వాజేడు,చర్ల, ఏటూరునాగారం,మంగపేట మండ లాలతో పాటు పొరుగు రాష్ట్రమైన చత్తీస్గఢ్ నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి నేత్రపర్వంగా స్వామివారి కళ్యాణాన్ని తిలకించి,దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది .దేవాదాయ శాఖ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళతోపాటు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ప్రధాన వీధులన్నీ రకరకాల బొమ్మల దుకాణాలతో ఆకర్షించాయి. ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ములుగు కాకులమర్రి లక్షణ బాబు,భద్రాద్రి కొత్తగూడెం రేగా కాంతారావు ఆధ్వర్యంలో మండల నాయకులు భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ముత్యాలమ్మ తల్లి ఆటో యూనియన్ సభ్యులు అంబేద్కర్ సెంటర్లో ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా భక్తులకు అన్నసంతార్పణ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**ఆత్మకూరు, మార్చి 14 (ప్రజాజ్యోతి):**
రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం రాత్రి ఆత్మకూరు మండలం కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొన్నేటి నాగశివ ద్విచక్ర వాహనంపై ములుగు నుంచి హనుమకొండ వైపు వెళ్తుండగా కటాక్షపూర్ శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత..

**దామెర, మార్చి 14 (ప్రజాజ్యోతి):**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను దామెర పోలీసులు సీజ్ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాదళ్ళ శివారులో శుక్రవారం దామెర ఎస్సై కొంక అశోక్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మూడు ట్రాక్టర్ లు ఇసుకను తరలిస్తుండగా, అనుమానం వచ్చి వాటిని నిలిపి వివరాలు సేకరించారు. కమలాపూర్ మండలం జూజూ నగర్ నుంచి వరంగల్ కు ఇసుక తరలిస్తున్నామని , ఎటువంటి అనుమతులు లేవని పేర్కొన్నారు. దీంతో వెంటనే మూడు ట్రాక్టర్ ల తో పాటు డ్రైవర్ లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

# హోలీ రంగేళి సంబరాల్లో ప్రముఖులు


హనుమకొండలో


భీమదేవరపల్లి లో

**హనుమకొండ జిల్లా ప్రతినిధి బీమార్చి 14,(ప్రజా జ్యోతి)**
హోలీ రంగేళి సంబరాల్లో జిల్లా ప్రముఖులు పాల్గొని శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తో పాటు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణలత దంపతులు ,అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఒకరిపై ఒకరు ప్రేమ మమకారాలతో రంగు లతో ,ఆనందాలతో ఉత్సాహంగా హోలీ సంబరా లు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు అభినందనలు తెలిపారు . అదేవి ధంగా స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సైతం పోలీస్ అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని డప్పు, వాయిద్య కేరింతలతో హోలీ రంగేళిలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంతోపాటు పలు మండల ,పట్టణ ,గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు జర్నలిస్టులు , యువత ,మహిళలు , చిన్నారులు సైతం ఎంతో ఉత్సాహంతో హోలీ సంబరాల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులతో సంబరాలు జరుపుకున్నారు. 32


పరకాలలో


పరకాలలో





హనుమకొండ ప్రెస్ క్లబ్ లో


కొత్తకొండలో


దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ లో


ఆత్మకూరులో


హనుమకొండ కలెక్టరేట్ లో